తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
02 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :





ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన న్యాయవాదులు

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్

## న్యాయవాదుల రక్షణకు కొత్త చట్టం

**తుంగతుర్తి ఏప్రిల్ 1(జనం సాక్షి)** న్యాయవాదులు ఇకనుండి బెదిరింపులకు దాడులకు భయపడకుండా రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ కోసం కొత్త చట్టం తెచ్చిందని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్ అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయవాదుల రక్షణ కోసం చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు నచ్చని కేసుల్లో న్యాయవాదులు వాదించారని నేపంతో గతంలో న్యాయవాదులపై అనేక దాడులు బెదిరింపులు జరిగాయని గుర్తు చేశారు, దీంతో రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల పరిరక్షణ బిల్లు-26 (అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్) లో ప్రభుత్వం కఠిన నిబంధనలు పొందుపరిచిందని అన్నారు, న్యావాదులు తమ వృత్తి లో భాగంగా కక్షిదారులకు ప్రాతినిధ్యం వహించడం ఇతర చట్ట సమ్మతమైన పనులు చేస్తుంటే వాటిని అడ్డుకునే విధంగా హింసాత్మకంగా పాల్పడిన వారి తో పాటు ప్రేరేపించిన వారిపై కఠిన చట్టాలు ఉండే విధంగా రూపొందించబడిందని అన్నారు ఇట్టి దాడులకు పాల్పడే వ్యక్తులకు కఠిన కారాగార శిక్షతోపాటు జరిమానా విధించే విధంగా చట్టంలో పొందుపరచడం జరిగిందని అన్నారు, ఈ చట్టం న్యాయవాదులకే కాకుండా కుటుంబ సభ్యులకు కూడా వర్తించే విధంగా ఉందని అన్నారు, న్యాయవాదులపై దాడులకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షించేందుకు చట్టం రూపకల్పన జరిగిందన్నారు న్యాయవాదులు తమ రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నారని, చట్టాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జిల్లా కుమారస్వామి, హరిచరణ్, మల్లె పాక.రవికుమార్, షేక్ వజీర్, బానోత్ ప్రతాప్, వి రాజు, వి. నాగరాజు సైదులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు విడుదలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

### నేనావత్ బాలు నాయక్, ఎమ్మెల్యే దేవరకొండ



**దేవరకొండ, ఏప్రిల్ 01(జనంసాక్షి)** అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం (వ్యవసాయ మార్కెట్ యార్డ్) లో బుధవారం హౌసింగ్ అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్ కుమార్,డి ఈ నాగేందర్ గౌడ్,ఏ ఈ లు వినోద్, విజయ్, కుమార్, లావణ్య, సందీప్ రెడ్డి, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట(జనంసాక్షి):** విధి నిర్వహణలోనే కాకుండా ఆపద లో ఉన్న వారిని ఆదుకోవడానికి సూర్యాపేట పోలీసులు ముందంజలో ఉంటారని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సూర్యాపేట పట్టణానికి చెందిన జర్నలిస్ట్ తల్లాడ చందన్ కుమారుడు హయాన్ చంద్ర ఆటిజం సమస్యతో బాధ పడుతుండగా అతనికి వైద్య ఖర్చులకుగాను ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని,మెరుగైన వైద్యం అందించడానికి ఖర్చు చాలా అవుతుందని, కుటుంబానికి ఆర్థిక భారంగా ఉందని సోషల్ మీడియా లో వచ్చిన కథనాలపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించారు. వెంటనే బాబుకు మెరుగైన వైద్యం అందించడానికి గాను జిల్లా పోలీస్ శాఖ తరపున జర్నలిస్ట్ తల్లాడ చందన్‌కు బుధవారం ఎస్పీ కార్యాలయం లో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ హయన్ చంద్ర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జనంసాక్షి కథనానికి స్పందన

### ఆరేకోడు తండా గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీఓ



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** మండలం లోని ఆరెకోడు తండా గ్రామం లో పడకేసిన పారిశుధ్యం వార్త జనం సాక్షి దినపత్రిక ప్రచురించిన విషయం విధితమే. ఈ కథనం గ్రామంలోనే స్థానిక ప్రజలలో కానీ, అధికారులలో తీవ చర్చ నీ అంశంగా మారింది. ఈ కథనం తో వెంటనే అధికారులు బుధవారం గ్రామాన్ని సందర్శించి అన్ని వీధులు తిరిగి త్వరిత గతిన శానిటేషన్,బ్లీచింగ్ చేపించారు. గ్రామంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే పనులు చేయడం ద్వారా ప్రజలు హర్షం వ్యక్తం చేసి "జనం సాక్షి" దినపత్రిక కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీదేవి,సర్పంచ్ గుగులోత్ మంగమ్మ పంచాయతీ కార్యదర్శి మౌనిక, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# నేరేడుచర్లను నియోజక వర్గం కేంద్రంగా ఏర్పాటు చేయాలి

## సకల జనుల, వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజనలో నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతు నేరేడచర్ల విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో జరిగిన సకల జనుల సమావేశంలో వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు నేరేడుచర్ల నియోజకవర్గం అయేంత వరకు మడమ తిప్పని పోరాటం చేద్దామని అందుకు నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు, పెన్ పహాడ్ లో,అన్ని గ్రామాల్లోని యువకులను సమీకరించి ఉద్యమ బాట పట్టించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేరేడుచర్లను నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని నేషనల్ హైవే మీద ఉండటం మూసి నది, కృష్ణ నది పరివాహక ప్రాంతం కావడం జాన్ పహాడ్ లాంటి చారిత్రక దర్గా ఇక్కడే ఉండడం విద్యాసంస్థలు అలాగే త్వరలో రైలు సౌకర్యం ఏర్పడే అవకాశం ఉన్నదని ఇప్పటికే జాన్ పహాడ్ కు గూడ్స్ రైలు సౌకర్యం ఉన్నదని, నియోజకవర్గంగా ఏర్పడితే మహంకాళి గూడెంపై హై లెవెల్ బ్రిడ్జి పొందవచ్చని,పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పడుతుందని అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఐటిఐ కాలేజీలు, లాంటివి నియోజకవర్గానికి వచ్చే అవకాశం ఉన్నదని నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా రావడం ద్వారా అన్ని గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం కాకపోతే మరో 30 సంవత్సరాల వరకు అయ్యే అవకాశం ఉండదని అందువల్ల ఈ ప్రాంత ప్రజలు పాలకులను ఒప్పించి అధికారులను ఒప్పించి నియోజకవర్గ సాధించేందుకు కృషి చేయాలని అందుకు స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అండదండలు కావాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ రెండు పార్టీలు కూడా ప్రజల అభిప్రాయాన్ని స్వీకరించి గౌరవించి అవకాశనీ కల్పించాలని వారి కోరారు.సమావేశానికి సామాజిక కార్యకర్త ధూళిపాళ ధనుంజయ నాయుడు అధ్యక్షత వహించగా..మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, సరికొప్పుల నాగేశ్వరరావు ఎస్.కె ఖలీల్, రాపోలు నవీన్, ఆకారపు వెంకటేశ్వర్లు, కొదమగుండ్ల నగేష్, బాల వెంకటేశ్వర్లు, నరి నాయక్ ,బొడ్డుపల్లి సుందరయ్య, వాస పల్లయ్య ,ఎస్.కె ఇబ్రహీం, పెరుమాళ్ళ సతీష్, ఇంజమూరి వెంకటయ్య, జింకల భాస్కర్, రాజేష్ రెడ్డి ,కొనతం నాగిరెడ్డి, ఎడవల్లి అరుణ్ కుమార్, కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం, ముల్ల జానయ్య, తక్కెళ్ళ నాగార్జున, కొమ్రరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఏ లక్ష్మి, నక్క రమాదేవి, అంబటి నాగేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.



### వార్డు సభల విజయవంతానికి

# అధికారులకు దిశానిర్దేశం

### మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ 2న నిర్వహించనున్న వార్డు సభల నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి వార్డులో సభ్యులతో సమన్వయం సాధించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వార్డు సభలు ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరవేసే వేదికగా నిలవాలని తెలిపారు.ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ వై. కొండలరావు, సహాయక ఇంజనీర్లు, మేనేజర్, రెవెన్యూ అధికారి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## యుద్ధాన్ని వెంటనే ఆపాలి - ప్రపంచ శాంతి కాపాడాలి

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వమాత ప్రార్ధనలు



**దేవరకొండ, ఏప్రిల్ 01(జనంసాక్షి)** ఇరాన్, అమెరికా మరియు ఇజ్రాయెల్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంలో వేలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో వెంటనే యుద్ధాన్ని నిలిపివేయాలని, ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని దేవరకొండ పట్టణంలో ప్రజా సంఘాలా ఆధ్వర్యంలో సర్వమతప్రార్ధన చేశారు. అయ్యగారు కృష్ణమూర్తి, మొహమ్మద్ అబ్దుల్ జబ్బార్,పాస్టర్ ప్రవీణ్ లు వారి వారి మతాను సారంగా ప్రపంచం శాంతి ని కోరుతూ ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకలు మాట్లాడుతూ యుద్ధం కొనసాగితే అది అణుయుద్ధంగా మారి ప్రపంచ మానవాళికే ముప్పుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపాలని కోరారు .ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త బి. సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,యం. డి.రంజాన్ బేగ్,పున్న వెంకటేష్ నేత,సర్పంచ్ కొర్ర రాంసింగ్, శివ గౌడ్,గడ్డం బిక్ష్మయ్య, అబ్దుల్ రజాక్,మెరుగు శ్రీను,పున్న బిక్ష్మయ్య,నక్క వెంకట్,నూనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు వరకు ఎస్సారెస్పీ నీళ్లు విడుదల చేయాలి



**తుంగతుర్తి ఏప్రిల్ 1(జనంసాక్షి)** ఎస్సారెస్పీ జలాలు ఏప్రిల్ నెల ఆఖరి వరకు విడుదల చేసి రైతులు వేసిన వరి పంటలను కాపాడాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు, బుధవారం తుంగతుర్తి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దయానందమును ను కలిసి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు, ఎస్సారెస్పీ జలాలు ఈ నెల 3వ తారీకు వరకే చివరి విడత నీటి విడుదల పూర్తి అవుతుందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించడం తో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు, ఎస్సారెస్పీ జలాలు ఈ నెల ఆఖరి వరకు విడుదల చేయకపోతే మండలం లో రెండువేల ఎకరాల వరి పంట ఎండిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు, జిల్లా కలెక్టర్ స్పందించి ఏప్రిల్ నెలాఖరు వరకు నీటి విడుదల చేయాలని కోరారు,ప్రభుత్వం నీటి విడుదల ఆలస్యంగా విడుదల చేయడం వలన రైతులు ఆలస్యంగా నాట్లు వేశారని వాటిని కాపాడేవిధంగా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే ప్రజాపాలన సమావేశాల్లో రైతాంగం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండలనాయకులు. తునికిసాయిలు. గోపగాని రమేష్. తడకమళ్ళ రవికుమార్. సోమనర్సయ్య. వెంకటయ్య. వెంకటేష్. సాయికిరణ్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహకారం స్ఫూర్తిదాయకం

### ఇందుగుల పాఠశాలలో నూతన తరగతి గదుల ప్రారంభం

### ఎంఈఓ వెంకటమ్మ

**మాడుగులపల్లి, ఏప్రిల్ 01( జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాధికారి వెంకటమ్మ కొనియాడారు మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల కొరతను తీరుస్తూ, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తన తండ్రి కీ.శే. ముదిరెడ్డి లింగారెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన రెండు నూతన గదులను బుధవారం ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటమ్మ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి, తన మనుమరాండ్ర సహకారంతో అతి తక్కువ కాలంలోనే ఆధునిక వసతులతో గదులను నిర్మించి ఇచ్చిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కుటుంబానికి విద్యాశాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, భావితరాల బాగు కోసం వారు చేసిన ఈ సాయం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆమె పేర్కొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి

### సర్పంచ్ గుగులోతు కృష్ణా నాయక్



**నూతనకల్ ఏప్రిల్ 1 (జనంసాక్షి)** మండల పరిధిలోని బక్క హేమ్లాతండ గ్రామ అభివృద్దే ప్రథమ ఏజెండాగా బుధవారం గ్రామంలో సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు బుధవారం గ్రామంలో పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా అల్లుకుపోయిన చెట్లను జెసిబి సహాయంతో తొలగించి పుడుక పోయిన డ్రైనేజీలో చెత్త మట్టిని తీసి శుభ్రం చేయడం జరిగింది గ్రామానికి వచ్చే కరెంటు లైన్ కి అల్లుకపోయిన చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్, ఉప సర్పంచ్ గుగులోతు సురేందర్,బద్రి, మోహన్ నాయక్, రవీందర్ నాయక్, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాలల హక్కుల పరిరక్షణ వేదిక

### జిల్లా కో కన్వీనర్ గా మెరుగు పెద్దయ్య యాదవ్



**దేవరకొండ, ఏప్రిల్ 01(జనంసాక్షి)**
బాలల హక్కుల పరిరక్షణ వేదిక నల్గొండ జిల్లా కో–కన్వీనర్‌గా నేరేడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మెరుగు పెద్దయ్య యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జాతీయ అధ్యక్షుడు ఆర్.వెంకట్ రెడ్డి నియామకం చేసినట్లు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను, బాలల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా కన్వీనర్ మాధగోని యాదయ్య,కార్యదర్శి సామ్సన్,ఎర్ర శివరాజ్ వెంకటయ్య, కరుణాకర్ విజయలక్ష్మి,చిర్రా రంగారెడ్డి, సోమని, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రతి ఒక్కరి దహోర్తి తీర్చేందుకే చలి వేంద్రాలు

**తుంగతుర్తి, ఏప్రిల్ 1,(జనం సాక్షి)**
వేసవికాలంలో ప్రతి ఒక్కరి దాహోర్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో బస్టాండ్ ఆవరణంలో చలివేంద్రాన్ని గ్రామ పెద్దలు, వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి దృష్ట్యా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజిత ప్రసాద్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు పత్తి శోభ, చిలుకూరు సునీత, చిన్నగుంట్ల సైదులు, జోగునూరు దేవరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో వుషుకుంగ్ఫు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ప్రారంభం

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో వుష?కుంగ్ఫు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. వుషు కోచ్ ఠాకూర్ నితీష్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, నాగరాజు, ఉమ్మడి నల్గొండ జిల్లా వుషు చైర్మన్ సయ్యద్ యాకుబ్ మాస్టర్, సెక్రటరీ కోటేశ్వర్, జిల్లా అధ్యక్షులు భోగ వెంకటేశం, జిల్లా సెక్రెటరీ రాజు, అల్లే నరేష్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ తరగతులను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ముఖ్యంగా అమ్మాయిలు స్వీయరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, విద్యా మరియు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. ఈ శిక్షణలో వుషు, బాక్సింగ్, కిక్‌బాక్సింగ్, సెల్ఫ్ డిఫెన్స్, వుషు రొటీన్, వెపన్ ట్రైనింగ్ వంటి విభాగాల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో అంగడి నాగరాజు తదితరులతో పాటు మాస్టర్లు లింగం, నవీన్, పురుషోత్తం, చందు, సింధు, నాగేశ్వరి, నరసింహ, మోయిన్, సిద్ధార్థ పాల్గొన్నారు.







## చికెన్ షాప్ ఓనర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చికెన్ షాపుల బంద్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా చికెన్ షాపులు అన్ని మూతపడ్డాయి. డీలర్లకు ఇవ్వాల్సిన పర్సంటేజ్‌ను తగ్గించడంతో తెలంగాణ చికెన్ సెంటర్ల అసోసియేషన్ బంద్ పిలుపు మేరకు కొండమల్లేపల్లి చికెన్ షాప్ ఓనర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ పిలునిచ్చింది. ఈ మేరకు చికెన్ షాపులు స్వచ్ఛందగా బంద్ పాటించాయి. గతంలో ఉన్నట్లుగానే చికెన్ షాపులకు ఇచ్చే మార్జిన్ ను కొనసాగించాలని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. మార్జిన్ తగ్గించటంతో తమకు గిట్టుబాటు కావటం లేదని చికెన్ షాపుల సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోళ్లను తీసుకురావడానికి ట్రావెలింగ్ ఖర్చు, షాపు రెంట్లు, కరెంటు బిల్లులు, వర్కర్ల జీతాలు పోను తమను కనీస లాభం కూడా మిగలటం లేదని వాపోతున్నారు. పౌల్ట్రీ యజమానులు ప్రభుత్వం నుంచి రాయితీలు పొందుతూ తక్కువ రేటుకే కోళ్లను పెంచుతున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు కానీ షాపులకు వేసే కోళ్లపై మార్జిన్ తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో లాగానే చికెన్ షాపులకు ఇచ్చే మార్జిన్?ను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని చికెన్ షాపుల యజమానులు వేడుకుంటున్నారు. చికెన్ ధరలు తగ్గించని పక్షంలో ప్రజలపై భారంపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలపై చికెన్ భారం పడకుండా ధరలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బొడ్డు జంగయ్య, ఎండి ఉస్మాన్, వెంకటేష్, బండి నరేష్, చాంద్ పాషా, కృష్ణ, శంకర్, శ్రీనివాస్, రమావత్ రమేష్ లతోపాటు చికెన్ సెంటర్ల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.






## మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుంది

**కోదాడ, ఏప్రిల్ 1(జనంసాక్షి):** కోదాడ పట్టణంలోని 19, 26 వార్డులలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి స్థానిక కౌన్సిలర్లు కొల్లా కోటిరెడ్డి, నేహానాజ్ లతో కలిసి మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి పథకాన్ని అర్హులైన వారందరికీ చేరవేస్తామని పేర్కొన్నారు. తమ వార్డుల్లోని మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం పట్ల కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబాబు, ముంద్ర రామారావు, ధరావత్ హాజీనాయక్, పోటు రంగారావు, బాగ్దాద్, భాజాన్, యాదగిరి రావు, ఖాదర్, మౌలానా, నాగేశ్వరరావు, ఫాయిమ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలతోనే గ్రామ సమగ్రాభివృద్ధి

### గ్రామాల ప్రత్యేక అధికారులకు, కార్యదర్శులకు అవగాహన సదస్సు

### మండల ప్రత్యేక అధికారి జి వెంకటేశ్వర్లు

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 01 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలను విజయవంతం చేసి, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి జి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో గ్రామ సభల నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సభల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సభలు సాగాలని సూచించారు ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ల వంటి ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభ సాక్షిగా పారదర్శకంగా జరగాలని ఆదేశించారు గ్రామాల్లోని తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ వీధి దీపాల వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. తహసిల్దార్ సరోజ పావని, ఇన్చార్జ్ ఎంపీడీవో సంగీత మాట్లాడుతూ రెవెన్యూ, పంచాయతీ రాజ్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ సభలకు వచ్చే వినతులను ఎప్పటికప్పుడు కంప్యూటరీకరణ చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల గుర్తింపులో కూలీల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సౌమ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రతిభ, పంచాయతీరాజ్ ఏఈ మధు,మండల వ్యవసాయ అధికారి శివరాం, ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం మసూదన్, గిరిధర్ లు సత్యనారాయణ, శ్యామ్, బాలాజీ నాయక్,మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## రావి ఆకుపై హనుమాన్ రూపం

**వలిగొండ, ఏప్రిల్ 1 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి చెందిన వేముల వాణిశ్రీ రావి ఆకుపై హనుమాన్ రూపాన్ని ఆవిష్కరించారు.



## ఎం కె ఆర్ లో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్

**దేవరకొండ, ఏప్రిల్ 01జనం సాక్షి)** దేవరకొండ పట్టణంలోని ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ )లో బుధవారం తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జి సెంటర్ కోఆర్డినేటర్ లింగమయ్య ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు . ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ 20 మంది పైగా విద్యార్థులు పాల్గొనగా ఆరుగురు విద్యార్థులు రిలయన్స్ ట్రెండ్స్ నందు ఎంపికయ్యారు. స్వయం ప్రతిపత్తి కళాశాలలు ప్లేస్‌మెంట్ బృందాల ద్వారా నిరంతరం రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లను నిర్వహిస్తాయనీ, విద్యార్థులు ఇలాంటి అవకాశాలు మరెన్నో వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమావత్ రవి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంపనీ హెచ్ ఆర్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నసంగి విద్యాసాగర్ ప్రమాణ స్వీకారం

**భువనగిరి టౌన్ ఏప్రిల్ 1 (జనం సాక్షి)**

భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నసంగి విద్యాసాగర్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు కూడా తమ తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, జిల్లా కోర్టు అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం, సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎస్. శరత్, ప్రధాన కార్యదర్శి మేడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రటరీ ఉడతల సురేష్ గౌడ్, కోశాధికారి చందుపట్ల రజిని, సమా రాజేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్, రాంచందర్, మహేందర్, వసంత రాణి, ఉమాశంకర్, వంచ దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, లింగారెడ్డి, గోదా వెంకటేశ్వర్లు, హరినాథ్, శంకర్ గౌడ్, రవికుమార్, లింగయ్య, వెంకటేష్, శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# పశువుల దాహాన్ని తీర్చని నీటి తొట్లు

## పూసలపాడులో అధికారుల నిర్లక్ష్యం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పూసల పాడు గ్రామంలో మూగజీవాల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్లు నేడు అలంకార ప్రాయంగా మారాయి ఎండలు ముదురుతున్న వేళ పశువుల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి ఈ తొట్లను నిర్మించినప్పటికీ, వాటిలో నీరు లేకపోవడంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**నిరుపయోగంగా మారిన నిర్మాణాలు**

గ్రామంలోని పలు ప్రాంతాల్లో పశువుల కోసం నిర్మించిన ఈ తొట్లు ప్రస్తుతం పిచ్చిమొక్కలతో, చెత్తాచెదారంతో నిండి దర్శనమిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్వహణ కరువవ్వడంతో ఈ తొట్లు అసలు ఉద్దేశాన్ని నెరవేర్చలేకపోతున్నాయి. అటవీ ప్రాంతం వైపు వెళ్లే పశువులకు కనీసం తాగడానికి గుక్కెడు నీరు కూడా దొరకని పరిస్థితి నెలకొంది.

**పూసలపాడు రైతుల ఆవేదన**

ప్రభుత్వం నిధులు ఇచ్చి తొట్లు కడితే సరిపోదు, వాటిలో నీరు నింపే బాధ్యత కూడా తీసుకోవాలి. నీరు లేక మా మూగజీవాలు మైళ్ల దూరం వెళ్లి వాగులు, వంకలను వెతుక్కోవాల్సి వస్తోంది అని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, పంచాయతీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు స్పందించి, నిరుపయోగంగా ఉన్న నీటి తొట్లను తక్షణమే శుభ్రం చేయించి, నిరంతరం నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వం నిధులు వృథా కాకుండా, మూగజీవాల దాహాన్ని తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని కోరుతున్నారు.




## కార్మికుల చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదు

### నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

**మధిర, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త ఏప్రిల్ ఒకటిన నిర్వహించిన బ్లాక్ డే కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఆశా కార్యకర్తలు మధ్యాహ్న భోజన కార్మికులు వివిధ రంగాలకు సంబంధించిన పలువురు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభాకరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలు పరచాలని సిద్ధం చేసిందని దానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు.నాలుగు లేబర్ కోడ్ లను అమలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కో ఆర్గనైజేషన్ దూదిగం బసవయ్య,బేతి శ్రీనివాసరావు, గంతాల నాగేశ్వరావు, నంద్రు సుధారాణి, హైమావతి, విజయలక్ష్మి, దూదిగం శ్రీను,రామకృష్ణ,నక్క పుల్లారావు, చిన్నా, నగేష్, ఈశ్వరమ్మ, మల్లేశ్వరి, వివిధ సంఘాలకు సంబంధించిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. న్నారు.



## వెలిదండ గ్రామంలో బోరింగ్ మరమ్మతులు

### సర్పంచ్ చెన్నగాని సాంబయ్య

**గరిడేపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరిచే దిశగా గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఆధ్వర్యంలో బ్రిడ్జ్ కింద ఉన్న బోరింగ్ ను మరమ్మతులు చేయించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రాములు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు. న్యాయవాదులు ఇకపై బెదిరింపులకు దాడులకు భయపడేది లేదు శాంతియుతంగా వీర హనుమాన్ విజయ యాత్ర జరుపుకోవాలి.



## గ్రామ సభలను విజయవంతం చేయాలి

### జరుపుల జోలి- బాలు నాయక్, జరుపుల తండా సర్పంచ్

ప్రజా పాలన - ప్రగతిపాలన లో భాగంగా నేడు జరిగే గ్రామ సభలను విజయవంతం చేయాలని జరుపుల తండా సర్పంచ్ జరుపుల జోలి- బాలు నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామ సభ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా జరుపుల తండ గ్రామ ప్రజలందరూ గ్రామసభకు విచ్చేసి తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని కోరారు.

జనంసాక్షి , దేవరకొండ

## పాలేరులో పలు కుటుంబాలను పరామర్శించిన కందాల



**పాలేరు ఏప్రిల్ (1) జనంసాక్షి** పాలేరు నియోజకవర్గంలో నేలకొండపల్లి మండలంలోని సిరువుమాధారం గ్రామం కొత్తకొత్తూరు గ్రామంలో నుత వధూవరులు ఆశీర్వ దించిన కందాల నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు ను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారూ అలాగ్రనసాగరం నూతవధువరులను ఆశీర్వ దించిన తీబీ తీర్మలాయ పాలెంమండంలం గోల్ తండా మాజీ. సర్పంచ్ పంతులు నాయక్.ఆకస్మికంగా మరణించటమతని కుటుంబ సభ్యుల ను పరామర్శించడం అలాగే రాజారం లోవారం వ్యవధిలో బార్య.భర్తలు.చనిపోవటం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**దేవరకొండ, ఏప్రిల్ 01 (జనంసాక్షి):** దేవరకొండ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నేడు (గురువారం) జరగనున్న శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రను అత్యంత ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలని స్థానిక సీఐ వెంకట్ రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ఉత్సవ కమిటీతో పాటు అన్ని మతాల కమిటీ పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వీర హనుమాన్ విజయ యాత్రను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలనీ , మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాక్యలు ఎవరు చేసినా, సోషల్ మీడియాలో పుకార్లు సృష్టించినా పోలీసుల ప్రత్యేకంగా నిఘా ఉంటుందన్నారు.శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని,శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించమని హెచ్చరించారు.విజయ యాత్రను ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హిందూ ముస్లిం భాయి భాయి అన్నట్టు ప్రశాంత వాతావరణం లో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ రాజు,ఉత్సవ కమిటీ సభ్యులు, ఈద్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యం దిగొచ్చేంతవరకు పోరాటం ఆగదు

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 01 (జనంసాక్షి):** ఐటీసీ పీఎస్పీడీ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఐటీసీ యాజమాన్యం దిగొచ్చేంతవరకు పోరాట నిరసన దీక్ష ఆగదు... ఆపేదిలేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎండీ.యాకూబ్ పాషాలు అన్నారు. బుధవారం 7వ రోజు నిరసన దీక్షలకు ఇఫ్టూ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, బూర్గంపహాడ్ ఏరియా అధ్యక్ష, ఉపాధ్యక్షులు వైఎస్.రెడ్డి, బర్ల రామకృష్ణ, బీపీఎల్ ట్రాక్టర్ డ్రైవర్ల నాయకులు మల్లేష్, రాము, రవిలతో పాటు ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డిలు మద్దతు పలికి కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం జేఏసీ నాయకులు 7వ



రోజు నిరసన దీక్షలో భాగంగా ఏ, జనరల్, బీ షిఫ్ట్ ల్లో విధులకు వెళుతున్న కార్మికులకు నల్లబ్యాడ్జీలు ధరింపచేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ

### కార్మికులకు నల్లబ్యాడ్జీలు ధరింపచేసి కాంట్రాక్టు కార్మిక జేఏసీ వినూత్న నిరసన

సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు రోజులుగా నిరసన దీక్ష చేపట్టినా ఐటీసీ యాజమాన్యం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రాలేదని, కార్మికుల సంక్షేమం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యేంతవరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని హెచ్చరించారు. మున్ముందు నిరసన దీక్షను మరింత ఉధృతం చేస్తామని, తక్షణమే యాజమాన్యం గుర్తింపు సంఘంతో కలిసి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షా కార్యక్రమంలో కుమ్మరికుంట్ల రాంబాబు, రెంటాల కృష్ణ, ఆకిని చంద్రరావు, జేఏసీ సభ్యులు ఆకిని సర్వేశ్వరరావు, కాలువ మోహన్, కాంట్రాక్టు కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




## లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి మరణ శాసనాలు కార్మిక సంఘాల జేఏసీ

**టేకులపల్లి, ఏప్రిల్ 1(జనంసాక్షి):**
లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి మరణశాసనాలుగా మారాయని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) మండల కార్యదర్శి ఈసం మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్,టి యు సి ఐ ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్ మాట్లాడుతూ కార్మికుల సమరశీల పోరాటాలు, బలి దానాలు నుండి కార్మిక చట్టాలు ఆవిర్భవించాయని కార్మిక చట్టాలు ఉనికిలోనికి రావడానికి 145 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్నదని వేల కొలది కార్మికోద్యమ నిర్మాణాలు, పోరాటాలతో ఈ చరిత్ర రూపుదిద్దు కున్నదని, వేలాదిమంది కార్మికుల త్యాగాలు బలిదానాలే ఈ చరిత్రకు పునాదిగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు)మండల కార్యదర్శి ఈస్ మహేష్, నాయకులు జంపన్న, రాజబాబు, కార్తీక్, రవి, గుగులోతు ప్రసాద్ కృష్ణకుమార్ .బాల. నవీన్ మహేష్, శ్రీరాములు,సురేష్,వెంకట నర్సు, మాదారు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాళ్ళు

○ నాలుగు లేబర్ కోడ్లను విరమించుకోవాలి
○ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్

**టేకులపల్లి, ఏప్రిల్ 1(జనంసాక్షి):**
కార్మిక హక్కులను, సౌకర్యాలను,చట్ట బద్ధహక్కులను హరించే నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాల ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబరు కోడులను అమలు చేయమని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బ్లాక్ డే గా నిర్వహిస్తూ మండలంలోని కోయగూడెం ఓబీ తుమ్మల చలక గోదాములలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాళ్ళు గా మారినాయని, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడలు తీసుకురావడం కార్మిక హక్కులను కార్పోరేట్ దారులకు తాకట్టు పెట్టడమేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో చింత శ్రీరాములు, సురేష్, బుచ్చయ్య, భూక్య సురేష్, భూక్య రవి, బాదావత్ రవి, గుగులోతు ప్రసాద్, భూక్య కృష్ణ కుమార్, యాదగిరి రామదాస్, మాంజా, మంజిలాల్ ,రత్నాచారి తదితరులు పాల్గొన్నారు.




# రాజకీయాల్లో న్యాయవాదిగా రాణిస్తున్న రామరాజు

## మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన చావలి రామరాజు



**మధిర, ఏప్రిల్ 01 (జనంసాక్షి):**
మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సంచలన విజయం సాధించిన చావలి రామరాజు మధిర రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. చావలి రామరాజు ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పలువురు హాజరై ప్రసంగించారు. మధిర మండలం నాగవరప్పాడు గ్రామానికి చెందిన చావలి రామరాజు ప్రాథమిక విద్య నాగవరప్పాడు ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్తి చేశారు. 8,9 తరగతులు మర్లపాడులో చదివిన ఆయన పదవ తరగతి ఖమ్మం శాంతినగర్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ ఖమ్మం నయా బజార్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించారు. కొత్తగూడెంలో డిగ్రీ పూర్తి చేసిన చావలి రామరాజు ఏలూరు సిఆర్ రెడ్డి లా కాలేజీలో 1993 -96 లో బిఎల్ పూర్తి చేశారు. అనంతరం ఖమ్మంలో సీనియర్ క్రిమినల్ లాయర్ జెఎ ఖురేషి దగ్గర జూనియర్ న్యాయ వాది గా చేరారు. 1998లో మధిర కోర్టులో సీనియర్ న్యాయవాది దిరిశాల జగన్మోహన్ రావు దగ్గర జూనియర్ గా పనిచేశారు. 2001 నుండి సొంతంగా మధిర కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. అదే సంవత్సరం జరిగిన మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసి రెండు ఓట్ల మెజార్టీతో సంచలన విజయం సాధించారు. తొలి నుండి కాంగ్రెస్ పార్టీలో కీలక వ్యక్తిగా ఉన్న చావలి రామరాజుకి 2001 లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో సిద్దినేని గూడెం ఎంపీటీసీ టిక్కెట్ కాంగ్రెస్ పార్టీ రామరాజుకి ఇవ్వకపోవడంతో తెలుగుదేశం లో చేరి సిద్ధినేనిగూడెం ఎంపీటీసీగా టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి సంచలన విజయాన్ని సాధించారు. చావలి రామరాజు న్యాయవాది కావటంతో పాటు, ఉన్నత విద్య చదివిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో 2003లో మధిర టిడిపి మండల అధ్యక్షులుగా చావలి రామరాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తర్వాత టిడిపి ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్లో చేరటంతో 2013 లో చావలి రామరాజుని గ్రామ ప్రజలందరూ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలో ఉన్న మట్టి రోడ్లను సిమెంట్ రోడ్డు గా మార్చారు. అదేవిధంగా గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి తమ సొంత స్థలం ఇచ్చి తన తండ్రి పేరుతో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించారు. గత నెల 26న జరిగిన మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా పోటీ చేసి మరోసారి చావలి రామరాజు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో, రాజకీయ రంగంలో ప్రజల సహకారంతో కొనసాగుతున్నానని ఆయన తెలిపారు. మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసిన న్యాయవాదు లందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి వేముల దీప్తి, వైరా ఏసిపి సారంగపాణి, కౌన్సిల్ సభ్యులు, , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన బార్ అసోసియేషన్‌కు అభినందనలు తెలిపిన డాక్టర్ రామనాథం



**మధిర, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :**
మధిర బార్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మధిర రిక్రియేషన్ క్లబ్ లో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి దీప్తి వేముల , వైరా ఎసిపి సారంగ పాణి, సిఐ మధు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీసు సిబ్బంది, పట్టణ ప్రముఖుల సమక్షంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో కోర్టు నూతన భవనాల నిర్మాణం వేగంగా జరుగుతున్నదని, పేదలకు, కక్షిదారులకు న్యాయం అందించటంలో బార్ లోవున్న న్యాయవాదులందరూ సహకరించాలని కోరారు. అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. బార్ అధ్యక్షునిగా ఎన్నికైన చావలి రామరాజు, కార్యదర్శి జ్ఞానేశ్‌కు శాలువా కప్పి సత్కరించారు. 16వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు(బాబు), ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ కూడా రామరాజు గారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మద్దిరాల ఏప్రిల్ 2 (జనం సాక్షి )
మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన మట్టపల్లి సోమయ్య రెండవ కుమారుడు మట్టపల్లి సురేష్ శనివారం చనిపోవడం జరిగింది అందుకుగాను పోలమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు అందరు కలిసి ఆ కుటుంబానికి 32,500 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగింది.



## ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐకి చేయూతనివ్వాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న సీపీఐకు ప్రజలు అండగా నిలిచి విరాళాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని ఆయన పిఎస్ఆర్ సెంటర్ లో ప్రారంభించి మాట్లాడారు.పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్లస్థలాలు, పెన్షన్లు,రోడ్లు,ఇతర సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఐకి ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు.ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని స్థానికంగా ప్రజా ప్రతినిధులు లకు, అధికారులకు తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పట్టణంలోని 36, 21వ వార్డుల్లో దుకాణదారుల వద్దకు వెళ్లి పార్టీకి విరాళాలు ఇవ్వాలని పార్టీ నాయకులు కోరడంతో దుకాణదారులు స్పందించి స్వచ్ఛందంగా విరాళాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్ కె ఫయాజ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, మహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు దేశగని హేమలత, పట్టణ కార్యవర్గ సభ్యులు పెంద్ర కృష్ణ, మైనార్టీ నాయకులు ఎండి పాషా, యువజన సమైక్య పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, కామేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

❑ రూ.50 లక్షల వ్యయంతో పలు సీసీ రోడ్లు, డ్రైనేజీలు మంజూరు..

❑ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్, ఉప సర్పంచ్..



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 0 1 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ అభివృద్ధి పనులలో భాగంగా బూర్గంపహాడ్ గ్రామపంచాయతీలో పలు సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి రూ. 50 లక్షల నిధులు మంజూరు చేశారు. మంజూరైన నిధులలో భాగంగా అభివృద్ధి పనులకు బుధవారం స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న సిసి రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ అభివృద్ధి పనులపై గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేస్తూ ఎమ్మెల్యేకు, స్థానిక నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఏ ఈ చారి, స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, చిప్పా రాజు, గుద్దేటి ప్రవీణ్ కుమార్, భజన ప్రసాద్ వార్డ్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

## రేపటినుండి తిరు కళ్యాణోత్సవాలు ప్రారంభం

**భద్రాచలం ఏప్రిల్ 01 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గత నెల 19 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగుతున్న వసంత పక్షప్రయుక్త శ్రీరామనవమిని తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈరోజుతో ముగిశాయి. మంగళవారం ఊంజల్ సేవ, బుధవారం వసంతోత్సవం, సూర్య ప్రభ వాహనంపై స్వామివారికి తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గజ వాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు. గోదావరి నది తీరంలో గురువారం జరిగే చక్రతీర్థం, రామాలయంలో జరిగే పూర్ణాహుతి శేష వాహనంపై తిరువీధి సేవ ధ్వజారోహణం అనంతరం ద్వాదశ ప్రదక్షణలు ద్వాదశరాధనలు స్త్రీ పుష్పయాగం బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాలు కారణంగా నిలిపివేసిన నిత్య కళ్యాణాలను శుక్రవారం నుండి పునరుద్ధరించనున్నట్లు దేవస్థానం ఈవో కె దామోదర్ రావు తెలిపారు.

# కుమారుడి మృతితో మనస్తాపం.. నిప్పంటించుకుని వివాహిత ఆత్మహత్య

**గుర్రంపోడు, ఏప్రిల్ 1, జనంసాక్షి:**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని మోసంగి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కుమారుడి మరణాన్ని తట్టుకోలేక మనస్తాపానికి గురైన ఓ వివాహిత నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్సై ఎన్.వెంకన్న తెలిపారు.గ్రామానికి చెందిన బొంగరాల వెంకటమ్మ (49) కుమారుడు శ్రీధర్ కొంతకాలం క్రితం మరణించాడు. అప్పటి నుండి ఆమె మానసిక స్థితి సరిగా లేక తీవ్ర ఆవేదనతో ఉండేవారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం మద్యం సేవించిన ఆమె, తన ఇంటికి సమీపంలోని ఖాళీ స్థలంలో ఒంటిపై నిప్పంటించుకున్నారు. తీవ్రంగా గాయపడిన ఆమె మృతి చెందారు.మృతురాలి పెద్ద కుమారుడు బొంగరాల శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

❑18 కలశాలతో అభిషేకం ప్రత్యేక పూజలు ❑సుమారు మూడు వేల మందికి మహా అన్నదాసం ఏర్పాటు.. ❑స్వామియే శరణం అయ్యప్ప అని మారుమోగిన మణుగూరు..









**మణుగూరు ఏప్రిల్ 01 (జనంసాక్షి):** అయ్యప్ప అని పిలిస్తే పలికే స్వామి మాల ధరించి ఎంతో దీక్ష తో స్వామి ని పూజిస్తే సకల సంపదలు అయ్యారోగ్యాలు కలుగుతాయని గురుస్వాములు అన్నారు.బుధవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో అయ్యప్ప స్వామి పీఠముల గురు స్వాములు అయ్యప్ప భక్తుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను నిర్వహించారు మొదట గణపతి పూజ తర్వాత 18 కలశాలతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకం అర్చకులు ఉప్పల శ్రీకర్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మాల ధరించిన రోజు నుంచి 41 రోజుల పాటు పూర్తిగా సాత్వికాహారం మాత్రమే తీసుకోవాలి. మాంసాహారం, మద్యం, ధూమపానం, అల్లం, వెల్లుల్లిని పూర్తిగా వర్జించాలి. బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి, చన్నీటి స్నానం,అలాగే సాయంత్రం స్నానం ఆచరించి పూజ చేయాలి. నలుపు లేదా నీలి రంగు దుస్తులను ధరించాలి.పాదరక్షలు ధరించకూడదు.క్షవరం చేసుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, తలస్నానం చేయడం వంటివి చేయకూడదు. ప్రతి పురుషుడిని 'స్వామి' అని, ప్రతి స్త్రీని 'మాత' లేదా 'మల్లికాపురత్తమ్మ' అని సంబోధించాలి. కోపం, అబద్ధాలు, బూతులు మాట్లాడకూడదు. నేలపై చాప వేసుకుని, తలగడ లేకుండా పడుకోవాలి. మెడలో వేసుకున్న రుద్రాక్ష మాలను విప్పకూడదు. స్నానానికి ముందు, పూజ సమయంలో మాల నేలకు తాకకుండా జాగ్రత్తపడాలి. 10 ఏళ్లలోపు బాలికలు లేదా 50 ఏళ్లు పైబడిన మహిళలు మాత్రమే మాల ధరించడానికి అనుమతి ఉంది. స్వామియే శరణం అయ్యప్ప అనే నామ స్మరణతో ఉండాలి. నియమ నిష్ఠలతో నిత్య పూజ చేస్తారో వారికి పుణ్య ప్రాప్తి కలుగు తుందని తెలిపారు. మహా అన్నదానం లో సుమారు 3000 వేల మంది భక్తులు మహిళలు పట్టణ ప్రజలకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా అయ్యప్ప స్వాములు,మణుగూరు మండలం లోని గురు స్వాములు, భక్తులు మహిళలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మధిర డిపో ఆధ్వర్యంలో బ్లాక్ డే - నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మధిర, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మధిర డిపో ఆధ్వర్యంలో బ్లాక్ డేలో భాగంగా బుధవారం ఆర్టీసీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మిక హక్కులను హరించే ఈ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమానికి విరుద్ధంగా ఉన్న ఈ లేబర్ కోడ్‌లు అమలు చేస్తే ఉద్యోగ భద్రత, వేతన హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాలపై భారాన్ని మోపే ఈ నిర్ణయాలను ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు నాగుల్ మీరా, కే అరుణకుమారి, రామచంద్ర రావు, కే. వెంకన్న, జె.పద్మావతి ,ఎం. నరసింహారావు, ఎస్ అరుణ కుమారి, హరికృష్ణ,చినబాబు, రామారావు ,టి శ్రీనివాసరావు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే నిలిపి వేయాలి : కార్మిక సంఘాలు

❑ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన కార్మికులు

❑ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మికుల పొట్ట కొట్టొద్దు..



**మణుగూరు, ఏప్రిల్ 01 (జనంసాక్షి):**

కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను తెలంగాణ రాష్ట్రంలో వెంటనే నిలిపివేయాలని మణుగూరు ఏరియా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులకు హాజరయ్యారు. బుధవారం ఏరియాలోని ఓసి-2,కొండాపురం సి.ఎస్.పి, కొండాపురం భూగర్భ గని, పి,వి కాలనీ పారిశుధ్యం,సింగరేణి రైల్వే విభాగం, అన్ని గనులు డిపార్ట్మెంట్లలో సింగరేణి శాశ్వత, కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసన తెలిపారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణిలో అమలు చేయవద్దని డిమాండ్ చేస్తూ ఏప్రియల్ ఒకటవ తేదీ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొండాపురం సి ఎస్ పి డీజీఎం ఈ అండ్ ఎం వి మదన్ నాయక్ కి, ఇతర అధికారులకు జేఏసీ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల రక్త తర్పణతో సాధించుకున్న ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కొరకు నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేసి ఏప్రియల్ ఒకటి నుండి దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని వారు ఆరోపించారు. అట్టి చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ విధానపరంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని రాష్ట్రం తో పాటు సింగరేణిలో కూడా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయవద్దని కార్మికులను కట్టు బానిసలుగా మార్చే చట్టాలను ప్రోత్సహించవద్దని ఆ దిశగా సింగరేణి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. కార్మికుల మనోభావాలను ప్రభుత్వాలు గుర్తించకుంటే అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగోత్ మంగీలాల్ ఐ ఎఫ్ టి యు, కొండాపురం సి ఎస్ పి నుండి శ్రీనివాస్ (ఏఐటీయూసీ) వర్మ (ఐ ఎన్ టి యు సి) ఓసి-2 లో షేక్ మస్తాన్, దరిసా రమేష్ బాబు (హెచ్ఎంఎస్)వి వెంకటరత్నం లక్ష్మణరావు(సిఐటియు) కొండాపురం సి.ఎస్.పి, రైల్వే విభాగం లో జరిగిన కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు కుంటా రవి, కె.వి.రాజు, శివ, సాంబ, రజబ్ అలీ, టి లక్ష్మీనారాయణ, జి సంజీవరావు టి భద్రం, బి నాగేష్ పి వెంకటేశ్వర్లు , మందాడి నాగరాజు, లింగయ్య,సాంబయ్య, కృష్ణ,రవి,అన్వర్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్

**తుంగతుర్తి ఏప్రిల్ 1(జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలలో పాల్గొని 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలు విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు, బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రవేశపెట్టింది అని ఈ కార్యక్రమం పది వారాలపాటు గ్రామ వార్డు సభలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రత గంజాయి డ్రగ్స్ నిర్మూలన ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించుకోవడం కోసం వారానికి



ప్రత్యేక విభాగం కార్యక్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సద్వి నియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించు కోవాలని కోరారు ఈ సభలలో మండల పట్టణ నియోజకవర్గ కేంద్రాల్లో వివిధ శాఖ ల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్, ఎగ్జిబిషన్ల ఏర్పాటుచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించనున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సంస్కృతిక సారధి టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము. గ్రామ సర్పంచ్ చిలుకల వెంకన్న మంజుల . గంట బిక్షపతి. గడ్డం ఉదయ్. పాక ఉపేందర్. మాగి శంకర్. మద్దిరాల మంజుల. కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. సిరిపంగి రాధ. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాత జీవో ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

## పట్టణాల్లో అక్రిడిటేషన్ కార్డుల సంఖ్యను పెంచాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**



కొత్త జీవోతో అక్రిడేషన్ కార్డులను తగ్గించడం సరికాదని,పాత జీవో ప్రకారం అర్హులైన ఆందరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు వజ్జె వీరయ్య, గుండా శ్రీనివాస్ గుప్తా, మిక్కిలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పాత జీవో ప్రకారం పట్టణంలో పని చేసే ప్రతి విలేకరికి అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు.మండలాల విలేకరులకు యదావిధిగా కార్డులు ఉన్నప్పటికి పట్టణాల్లో కార్డుల సంఖ్యను తగ్గించడం సరికాదన్నారు. బీట్లపరంగా చూసుకుంటే పట్టణాల్లో మున్సిపాలిటీ, కలెక్టరేట్, క్రైం తదితర విలేకరులు ఉంటారు కాబట్టి వారందరికి అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం పునరాలోచించి కొత్త జీవో ద్వారా కాకుండా పాత జీవో ద్వారా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వాసా చంద్రశేఖర్, నాయిని శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, శ్యాంసుందర్ రెడ్డి, రాంబాబు, వల్లాస్ ప్రవీణ్, బుక్క రాంబాబు, శేఖర్, గునగంటి సురేష్, చౌగాని నరేందర్, యాకయ్య, పి.సైదిరెడ్డి, దేవరగట్ల సతీష్, సుంకరబోయిన వెంకటయ్య,నాగరాజు, రవి, వెంకట్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# చికెన్ విక్రయాలు రాష్ట్రవ్యాప్త బంద్‌కు మద్దతుగా షాపులు బంద్

**మాడుగులపల్లి, ఏప్రిల్ 1( జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపుల యజమానులు చేపట్టిన బంద్‌కు మాడుగులపల్లి మండల కేంద్రంలో పూర్తి మద్దతు లభించింది రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మండలంలోని అన్ని చికెన్ విక్రయ కేంద్రాలను యజమానులు స్వచ్ఛందంగా మూసివేశారు.షాపుల వద్ద వెలవెలబోతున్న సందడి ధరల నియంత్రణ, పౌల్ట్రీ రంగంలో ఎదురవుతున్న సమస్యలు లేదా ఇతర డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మాడుగులపల్లిలో ఉదయం నుండే షాపులు తెరుచుకోలేదు. ఎప్పుడూ రద్దీగా ఉండే మాంసం విక్రయశాలలు బంద్‌తో వెలవెలబోయాయి. హోటల్ యజమానుల అవస్థలుచికెన్ షాపులు బందు కావడంతో స్థానిక హోటల్ నిర్వాహకులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చికెన్ ఫ్రై, బిర్యానీ వంటి పదార్థాల తయారీకి అవసరమైన మాంసం దొరక్కపోవడంతో హోటల్ యజమానులు తెరిచి ఉన్న షాపుల కోసం మండల కేంద్రంలో చక్కర్లు కొట్టాల్సి వచ్చింది. స్టాక్ లేకపోవడంతో పలు హోటళ్లలో చికెన్ వంటకాలు నిలిచిపోయాయి.ప్రభుత్వం సంబంధిత వర్గాలు తమ సమస్యలను పరిష్కరించాలని, పౌల్ట్రీ రంగంపై ఆధారపడ్డ వ్యాపారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా స్థానిక చికెన్ షాపుల యజమానులు కోరుతున్నారు. తమ నిరసనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికే ఈ బంద్‌ను నిర్వహిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

# జూలూరులో పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

## రబీ సీజన్‌కు సిద్ధంగా ఉండాలి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి):**



మండలంలోని జూలూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పర్సన్ ఇంచార్జ్ కంచర్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో, సీఈఓ రెబ్బస్ నర్సింహ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ లావాదేవీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై చర్చించారు. గత ఖరీఫ్ సీజన్‌లో పీఏసీఎస్ ద్వారా సుమారు 14 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి, రూ.33 కోట్లకు పైగా రైతులకు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కు రైతులు సిద్ధంగా ఉండాలని సూచిస్తూ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయం శుభాకాంక్షలు

## భీమిడి మహేందర్ రెడ్డి

**వలిగొండ, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :**



కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బీమిడి మహేందర్ రెడ్డి హనుమాన్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ మన పండుగలలో హనుమాన్ జయంతి ముఖ్యమైనది. కరుణ, వినయం, ధైర్యం, పట్టుదల నిస్వార్థత వంటి సద్గుణాలను పెంపొందించుకోవడానికి హనుమాన్ జయంతి నిర్వహించుకోవాలి. మనము చేసే ప్రతి పనిలో హనుమాన్ తలుచుకుని ముందుకు వెళ్లాలని కోరుకుంటూ మండల ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఐఎఫ్‌టీయూ నిరసన

**ఏప్రిల్ 1 కార్మిక లోకానికి బ్లాక్ డే**

**పి.వై.ఎల్. పట్టణ కార్యదర్శి పగడాల శివ**

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 1 (జనం సాక్షి):**

కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను నిరసిస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి మండలం దంతూరు గ్రామంలో కార్మికులు నిరసన చేపట్టారు. నల్ల జెండాలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పి.వై.ఎల్. పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ ఏప్రిల్ 1ను కార్మిక లోకానికి బ్లాక్ డే గా అభివర్ణించారు. కొత్త చట్టాల వల్ల ఉద్యోగ భద్రత, కనీస వేతనం వంటి హక్కులు దెబ్బతింటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరుగంటి ముత్యాలు, పోతగళ్ల బాలయ్య, కొత్త బాబు, పందుల సత్తయ్య, గోరుగంటి శంకర్, గోరుగంటి జగన్, పందుల సత్తమ్మ, సిద్ధగోని అంజమ్మ, గంగదారి నవనీత, కొత్త జంగమ్మ, కొత్త లచ్చువమ్మ, మద్దలి భాగ్యమ్మ, ఎర్రసాని మనమ్మ, గోరుగంటి విమలమ్మ, కంటే కరుణమ్మ, కంటే పద్మ, బోదాసు రంగమ్మ, గంగదారి జయమ్మ, లంగారు జయమ్మ, కంటే అందమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి సీఐటీయూ డిమాండ్

## కొత్తగూడెం గోదాం వద్ద హమాలీల నిరసన

## 8 గంటల పని దినాన్ని కాపాడాలి : కంభంపాటి పరుశ రాములు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 01 ( జనంసాక్షి):**



కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని, తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కంభంపాటి పరుష రాములు డిమాండ్ చేశారు. బుధవారం మాడుగులపల్లి మండలంలోని కొత్తగూడెం గోదాం వద్ద హమాలీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలులోకి తెస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల పొట్ట కొట్టే విధంగా ఉన్నాయని విమర్శించారు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని దినాన్ని మార్చి, 12 గంటల పని దినంగా మార్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు ఈ చట్టాల వల్ల కార్మికులకు కనీస భద్రత ఉండదని, తక్షణమే వీటిని ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదని, పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలయ్య, నరేష్, జానయ్య, చిరంజీవి, సైదులు, నాగరాజు కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికులు కార్డు నమోదు చేసుకున్న వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## మండల అధ్యక్షుడు ధనావత్ నెహ్రూ

**పాలకవీడు( జనంసాక్షి)**



మండలంలో మిగడం పహాడ్ తండా గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు ధనావత్ నెహ్రూ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, డిమాండ్లపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పథకాల అమలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రైవేటు భీమా కంపెనీలకు అప్పగించిన పథకాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జీవో నెంబర్ 12ను సవరించాలని, సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని.కార్మికులు కార్డు నమోదు చేసుకున్న వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రస్తుతం ఉన్న ఒక సంవత్సరం గడువు నిబంధనను తొలగించాలని అన్నారు.లేబర్ అడ్డాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలని, 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి పెన్షన్ సదుపాయం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రూపావత్ ఏడుకొండలు, రూపావత్ బాలు, రూపావత్ శంకర్, మూడు గోపాల్, మాతంగి రుతమ్మ, విజయ, బుజ్జి, విజయ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



## చెత్త సేకరణను ప్రారంభిస్తున్న సర్పంచ్ మల్లికార్జున్

### పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

**నూతనకల్ ఏప్రిల్ 1(జనంసాక్షి)**

గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ పేర్కొన్నారు బుధవారం గ్రామంలో రిక్షాలతో చెత్త సేకరణ చేస్తున్న పారిశుధ్య కార్మికులు ఇబ్బందులకు గురవుతుండడంతో చెత్త సేకరణకు ట్రాక్టర్ ను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లికార్జున్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, కరోబార్ శంభయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి సిపిఐతో ప్రజా సమస్యలపై కొత్త దిశ

○జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన

○సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** రాష్ట్రంలో ఇంటింటికి సిపిఐతో ప్రజా సమస్యలు తెలుసుకొని రాజకీయాలకు కొత్త దిశ చూపించనున్నట్లు జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజా పోరాటాల ద్వారా పరిష్కారాలు చూపి ప్రజల హక్కులను కాపాడుతామన్నారు. ప్రతి గడపకు సిపిఐ లక్ష్యాలను తీసుకెళ్లి ప్రజల గొంతుకగా మారనున్నట్లు తెలిపారు. ప్రజా ఉద్యమ పార్టీకి ప్రజలు చేయూతనిచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కందుల వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, జడ వెంకన్న, పొనుగుపాటి వాసుదేవరావు, ఉప్పతల కోటమ్మ, ఇందిరాల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన వీరయ్య,యల్లావుల ఉమా,గుంజ సీతారాములు, శ్యాంసన్, యల్లావుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్1 భారత కార్మిక వర్గానికి దుర్దినం

**మద్దిరాల ఏప్రిల్ 1 (జనంసాక్షి)**

ఏప్రిల్ 1 భారత కార్మిక వర్గానికి దుర్దినం అని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు నాగలి రాంనర్సయ్య, మండల అధ్యక్షుడు మరికంటి ఉపేందర్ అన్నారు కార్మిక హక్కులను సౌకర్యాలను హరించే నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను అమలు చేయమని తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక ఏప్రిల్ ఒకటి బ్లాక్ డే గా నిర్వహిస్తూ నల్లజెండాలతో రాస్తారోకో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వీరబోయిన రాముడు మండల కమిటీ సభ్యులు కిరణ్ సుంచు గోపయ్య,ఉపేందర్, బిక్షం, మిషన్ భగీరథ కార్మిక సంఘం నాయకులు ఊసు ఉప్పలయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.







## వార్డు సభపై అవగాహన సమావేశం నిర్వహణ

**హాలియా, ఏప్రిల్ 1 జనం సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఏప్రిల్ 2న నిర్వహించనున్న వార్డు సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి హాలియా మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్పర్సన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వార్డు సభలో చర్చించవలసిన అంశాలపై వివరంగా చర్చించారు. ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ ముఖ్య పథకాలు, సాధించిన విజయాలు, లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను కనుగొనడం అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటార్ వాహనాల కల్పన, పంటల వైవిధ్యకరణ, ప్రకృతి సేంద్రియ వ్యవసాయం వంటి కొత్త కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి, 2వ వార్డు సభ్యురాలు అన్నపూర్ణ నకిరేకంటి, 4వ వార్డు సభ్యురాలు కడమంచి ప్రమీల, 5వ వార్డు సభ్యురాలు చిట్టిపోలు శ్రీదేవి, 6వ వార్డు సభ్యుడు బొంగరాల యేసు రాజు, 9వ వార్డు సభ్యుడు చెరుపల్లి ముత్యాలు, 11వ వార్డు సభ్యుడు దేపావత్ ప్రసాద్ బాబు, 12వ వార్డు సభ్యురాలు ఎడవల్లి మేరీ పాల్గొన్నారు.

## రామడుగు పాఠశాలలో బడిబాట కార్యక్రమంపై చర్చలు



**హాలియా, ఏప్రిల్ 1 జనంసాక్షి:**

రామడుగు గ్రామంలోని పాఠశాలను మంగళవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం పురోగతిపై సమగ్రంగా చర్చించారు. అలాగే రాబోయే విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై సూచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు అనురాధ మోహన్ రెడ్డి, సభ్యులు శైలజ, ముత్తమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు ప్రసాదు, సంతోష్, శ్రీనివాస్, జీవిత పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఉప సర్పంచ్ నాగమ్మ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, వెలుగు సమన్వయకర్త విజయ్, వివోఏ సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది రాంబాబు, మల్లయ్య, కోటయ్య తదితరులు హాజరయ్యారు.

## అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన ఆహారం అందించాలి

### - నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు సన్మానం



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణంలోని అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన ఆహారం అందించాలని హుజూర్ నగర్ మూడో వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, దొంతిరెడ్డి రెడ్డి పద్మ లు అన్నారు. బుధవారం మూడో వార్డ్, నాలుగో వార్డ్ కు సంబంధించిన అంగన్వాడి కేంద్రం -12 లో వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం బాలామృతం ప్యాకెట్లకు ఎప్పటికప్పుడు ఎక్స్పిరి డేట్ చెక్ చేసుకోవాలని, పిల్లలకు పెట్టే ఆహారం నాణ్యతమైన ఆహారం, గుడ్లు పెట్టాలని, గర్భిణీలకు విషయంలో ఎప్పటికప్పుడు ఆశ వర్కర్ల సహకారంతో ఇంజక్షన్లు, విటమిన్ టాబ్లెట్స్ లు బలమైన ఆహారం అందివ్వాలని, అంగన్వాడి కేంద్రం శాశ్వత భవనం ఏర్పాటు కొరకు త్వరలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామన్నారు. అంగన్వాడి కేంద్రంలో స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి గుడ్లను బాలామృతం ప్యాకెట్లను పరిశీలించి, అనంతరం చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం నూతనంగా కౌన్సిలర్లుగా ఎన్నికైన 3వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, 4వ వార్డు కౌన్సిలర్ దొంతి రెడ్డి పద్మ కి అంగన్వాడి సెంటర్-12 వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నిర్వాహకురాలు దేవరం సావిత్రి, హెల్త్ డిపార్ట్మెంట్ ఇందిరాల రామకృష్ణ, స్కూల్ టీచర్, ఆశా కార్యకర్తలు సబిత, వినోద, సీత, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడి పిలుస్తోంది



**చిలుకూరు, ఏప్రిల్ 01 (జనంసాక్షి):** మండలంలోని సీతారామపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ పులగం శైలజ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల యమ్ఇవో గుజ్జుల నరసింహారెడ్డి, హెడ్ మాస్టర్ సైదమ్మ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సంధర్బంగా యమ్ఇవో మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలపై మోజును తగ్గించి సర్కారు బడుల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి, పాఠశాలల హాజర్ శాతాన్ని పెంచి, విద్యాభివృద్ధికై విస్తృత ప్రచారానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేరితే యాభై వేల నుంచి లక్ష వరకు ఖర్చువుతుందని అన్నారు. ఇప్పుడు అదే డబ్బును ఆదా చేసి మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయాలని కోరారు. మీ డబ్బులు మీ దగ్గరే మీ పిల్లలు భవిష్యత్తు మా దగ్గర అంటూ ప్రచారం చేశారు. సర్కారు బడులలో ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఆరోగ్య పరీక్షలు, ఉదయం రాగిజావ, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతుల వంటి సదుపాయాలు ఉన్నాయని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహా ఉపాధ్యాయులు సక్రూ, గ్రామ పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఈ.ఎం.టీ.డే దినోత్సవం









**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 1 (జనంసాక్షి)** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజిరుద్దిన్ ఆదేశానుసారం 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్24 గంటలు అహర్నిశలు కష్టపడుతూ ఘటన జరిగిన కొన్ని నిమిషాల వ్యవధిలో గర్భిణీ స్త్రీలకు రోడ్డు ప్రమాద బాధితులకు అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటు వంటి వారి నుండి సమాచారం అందిన వెంటనే ఘటన జరిగిన స్థలానికి చేరుకొని వారికి ప్రాథమిక చికిత్స అందిస్తూ గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించడం జరుగుతుంది అత్యవసర సేవలు అందిస్తున్న 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ కి అందరికీ కూడా ఈ ఎం టీ డే శుభాకాంక్షలు తెలియ జేస్తూ అన్నపురెడ్డిపల్లి నూతన మండలం లో 2019 నుండి 108 సేవలు మండల ప్రజలతో పాటు పక్క మండలాలకు కూడా సేవలు అందిస్తు మండలానికి ఆపద్బాంధవుల్ల నిరంతరం శ్రమిస్తున్న 108 సిబ్బంది ఈ.ఎం.టీ కనపర్తి కళాధర్, ఈ.ఎం.టీ పద్మ పైలట్ సురేష్, పైలట్ రాజా ని మండల ప్రజలు ఎంతగానో అభినందించారు.

## బడిబాటి కార్యక్రమం ప్రారంభం



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** కలెక్టర్ ఆదేశానుసారం హుజూర్ నగర్ పట్టణంలోని ఎంపీపీఎస్ ముత్యాల వీధి పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊదరి రామ తారక, కళావతి, షర్మిల కుమారి, 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవితబాబురావు, 15వ వార్డు కౌన్సిలర్ నల్లగొండ సుజాత లతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవితబాబురావు, 15వ వార్డు కౌన్సిలర్ నల్లగొండ సుజాతచంటి ఈ కార్యక్రమంలో పాల్గొని వారు పాఠశాలను సందర్శించి గురుకుల సీటు సాధించిన విద్యార్థులను అభినందించారు. మధ్యాహ్నం భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనుభవజులైన ఉపాధ్యాయుల ద్వారా మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ

### సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**సూర్యాపేట(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ లభిస్తుందని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కోర్టుల సముదాయంలో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి.షఫీ ఉల్లాతో కలిసి మార్చి 30న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ ను అమలుపరిచిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే న్యాయవాదులపై కేసులు పెట్టడం, భౌతిక దాడులకు పాల్పడటం సమంజసం కాదని పేర్కొన్నారు.న్యాయవాదులకు ఏ ఒక్కరితో వ్యక్తిగత కక్షలు విభేదాలు ఉండవని ఈ విషయాన్ని కక్షిదారులు గమనించాలని కోరారు.రాష్ట్రంలో ప్రతి ఒక్క న్యాయవాది కుటుంబాల రక్షణ కోసం చట్టం చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి.షఫీ ఉల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపించారని, తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల పరిరక్షణ కోసం కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాసరావు, వసంత సత్యనారాయణ పిల్లై యాదవ్, కోణం రఘురామయ్య, నరసయ్య, ఫరుద్దీన్ అహ్మద్, సీనేపల్లి సోమేశ్వర్, నరేష్ పిళ్లై, మోదుగు నాగిరెడ్డి,దొరేపల్లి రమేష్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, వాంకుడోత్ రవి, పసల బాలరాజు, సరిత, పల్లా పరమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**నూతనకల్ ఏప్రిల్1 (జనంసాక్షి)** మోడీ ప్రభుత్వం తీసుకవచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య డిమాండ్ చేశారు బుధవారం బ్లాక్ డేగా పాటిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని అట్టి లేబర్ కోడ్ లు కార్మిక వర్గానికి ప్రమాదకరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బాబ్ జాన్ నక్క ఎల్లయ్య శ్రీనివాస్ రమేష్ హరికృష్ణ ఉప్పలయ్య సతీష్ గురువయ్య తదితరులున్నారు.

## రోడ్ల ఆక్రమణలపై కఠిన చర్యలు , జరిమానాలు విధింపు



**హాలియా ఏప్రిల్ 1 జనంసాక్షి:** హాలియా మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై స్థిరంగా ఆక్రమణలు చేసి వ్యాపారం చేస్తున్న తోపుడు బండ్ల యజమానులు, దుకాణదారులపై మున్సిపల్ అధికారులు పోలీసుల సహకారంతో చర్యలు చేపట్టి జరిమానాలు విధించారు.ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించే విధంగా రోడ్లపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించరాదని అధికారులు హెచ్చరించారు. తోపుడు బండ్లపై వ్యాపారం చేసే వారు వాటిని రోడ్లపై స్థిరంగా ఉంచకుండా, వ్యాపారం ముగిసిన తర్వాత తప్పనిసరిగా తమ ఇళ్లకు తరలించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో అక్కడే ఉన్న తోపుడు బండ్లు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.రోడ్లపై, నడకదారుల మార్గాలపై వస్తువులు ఉంచి వ్యాపారం చేయడం వల్ల రవాణా సమస్యలు, ప్రమాదాలు ఏర్పడటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల వ్యాపారులు తమ దుకాణాల పరిధిలోనే వ్యాపారం నిర్వహించుకోవాలని సూచించారు.ఈ సూచనలు పాటించని పక్షంలో మున్సిపాలిటీ చట్టాల ప్రకారం ప్రత్యేక బృందాలతో ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సౌకర్యం, రవాణా సజావుగా సాగడం, పట్టణ శుభ్రత దృష్ట్యా అందరూ మున్సిపాలిటీకి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కోరారు.





## విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల అంతటి విజయ్ కుమార్ బ్యాంకెట్ హాల్ లో మంగళవారం రాత్రి ఐరీష్ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె సమయాన్ని వృధా చేయవద్దని అన్నారు.సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నరేందర్ నాయుడు,మురళీ కృష్ణ, మన్నె హరి, శిరీష్ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్, ప్రిన్సిపాల్ సృజనారెడ్డి, జ్యోతి, భవాని,నవ్య, రాధిక,ఉదయశ్రీ, ఆష్మా, వర్షిణీ,సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యం

## మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ కిలారి మనోహర్..

**చింతకాని, ఏప్రిల్ 1 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యం అని చింతకాని సర్పంచ్ కిలారి మనోహర్ చింతకానిత తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ లు తెలిపారు. బుధవారం మండల పరిధిలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ శిబిరం ప్రారంభోత్సవం చేసి వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టినటువంటి 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరాన్న సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ ముఖ్యంగా మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏ కార్యక్రమ అయినా చక్కగా నిర్వహించగలుగుతామని కావున ఇంత చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరినారు.. మండలంలోని అన్ని గ్రామాల నుండి



స్పెషలిస్టుల వద్దకు ప్రజలు చికిత్స కొరకు 276 మంది చూపించుకుని మందులు తీసుకున్నారు ఈ మెగా వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో కొనసాగినది. అదేవిధంగా హెచ్ పి వి వ్యాక్సిన్ కూడా 9 మందికి వ్యాక్సినేషన్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పల్లెదవ దావఖాన డాక్టర్లు వేణుమాధవ్ సుప్రియ అనిల్ సోయల్ సూపర్వైజర్లు వీరేందర్ కృష్ణారావు మరియు మండల వైద్య సిబ్బంది సుజాత జయమ్మ రాజ్యమా రజిని సంధ్య రేణుక మొదలైన వారు ఆశాలు మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం జి.ఆర్.పి పోలీస్ పరిధిలోని మామిళ్లగూడెం సమీపంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. సుమారు 50 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తి రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. ప్రమాదం తీవ్రతకు మృతుడి తల చిద్రమై, చేతులు, కాళ్లు విడిపోయినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న జి.ఆర్.పి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదని వెల్లడించారు. అనంతరం అన్నం ఫౌండేషన్ సభ్యుల సహకారంతో మృతదేహాన్ని రైల్వే పట్టాల నుంచి తొలగించి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనిధి అవకతకలపై విచారణ చేపట్టిన అధికారులు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 01(జనం సాక్షి) ;**
మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శ్రీనిధి రుణాల చెల్లింపుల్లో జరిగిన అక్రమాలు కలకలం రేపుతున్నాయి. 2018-2023 మధ్య కాలంలో 46 మంది మహిళలకు సంబంధించిన దాదాపు రూ. 29 లక్షల రుణ లావాదేవీల్లో సుమారు రూ. 2 లక్షల మేర వ్యత్యాసం ఉన్నట్లు సోషల్ ఆడిట్‌లో వెల్లడైంది. తమ వద్ద రశీదులు ఉన్నాయని, తాము డబ్బులు కట్టేసినా అప్పటి వీవో లలితమ్మ బ్యాంకులో జమ చేయలేదని బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు. అయితే సదరు వీవో ప్రస్తుతం మరణించి ఉండటంతో ఈ నిధుల రికవరీ అధికారులకు సవాల్‌గా మారింది. డీఆర్‌పీ రజిత, ఎస్‌ఆర్‌పీ మౌనిక నేతృత్వంలోని బృందం రికార్డులను పరిశీలించి, సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి విశేష సేవలందించిన మెరుగు శ్రీనివాస్

**టేకులపల్లి, ఏప్రిల్1(జనంసాక్షి):**
టేకులపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన కృషితో విద్యార్థులను తీర్చి దిద్దుతూ, పాఠశాల అభివృద్ధికి విశేష



సేవలు అందించడంతో ఆయనను పలువురు కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. బుధవారం ఆయన పదవీ విరమణ కార్యక్రమము లో టేకులపల్లి కాంప్లెక్స్ సెక్రటరీ బాణోత్ లక్ష్మా, ప్రాథమిక పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు వేంకట్రం, సుజాత, వెంకయ్య, పలు పాఠశాలల టీచర్లు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని,మెరుగు శ్రీనివాస్ 35 సంవత్సరాలు విద్యారంగానికి సేవలు అందించా రని తెలిపారు. వేలాది మంది విద్యార్థులకూ నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోసించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని పలువురు కొనియాడారు. శ్రీనివాస్ బోధనలో నైపుణ్యం, క్రమ శిక్షణ,విద్యార్థులు పట్ల చూపిన అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలిచాయన్నారు. పాఠశాల విద్యా ప్రమణాలు పెంచడంలో అతను చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ చేపడుతున్న శ్రీనివాస్ దంపతులకు చిరు బహుమానం, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ టీచర్లు ధారావత్ భూటసింగ్,వీరన్న,మంగిలాల్,రాంబాబు,రాజేష్ , బలరామ్,సుజాత,హత్తిరం పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 1 ( జనం సాక్షి )**
మండలం లో మర్రిగూడెం గ్రామం లో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర సందర్భంగా శ్రీ కోదండ రామాలయం వద్ద తెల్లవారు జామున నుంచి స్వామి వారికి పంచామృత అభిషేకాలు సాయి శర్మ వేద పండితుల చేత నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి స్వామి భక్త బృందం మరియు గ్రామ పెద్దలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విజయ సింహ రెడ్డి , మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్స వెంకటేశ్వరావు, శివాలయ వైస్ చైర్మన్ గుజ్జ పూర్ణ పాల్గొన్నారు. సబ్





ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ యువత మంచి భక్తి మార్గం లో నడవాలని మంచి భవిష్యత్ గురించి మునుముందు మంచిగా భక్తి మార్గంలో ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. గ్రామ మహిళలు చిన్నారులు ఆనంద కోలాటాల నడుమ స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాలం కాటం రాజు, రామాలయ చైర్మన్ చక్కటి సోమరాజు, గ్రామ పెద్దలు గాలం వలరాజు, వీరబోయిన అప్పారావు, వీరబోయిన నాగేశ్వరరావు, గాలం బాలాజీ, కలాంగి గురవ్వయ్య, అట్లా శోభనాద్రి, జంగిలీ బిక్షం , గాలం గోపాలరావు, నల్లగొర్ల రమేష్, లాల ప్రసాద్, వీరబోయిన వేణు,నాగరాజు, సాయి కిరణ్, శివ గోపి, బట్టు వెంకట రామారావు, సీతారాములు, మల్లిఖార్జున్, కాశయ్య, చెవుల రవీందర్, సాయి క్రిష్ణ, ముత్యలరావు గ్రామ మహిళలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పాదాచారుడు మృతి

**దమ్మపేట ఏప్రిల్ 1 (జనం సాక్షి):**
జనగాం జిల్లా తరిగొప్పుల మండలానికి చెందిన లారీ డ్రైవర్ చిలువేరు రమేష్ (32) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే, హైదరాబాదులోని సింధు పార్సెల్ సర్వీస్‌కు చెందిన లారీని రమేష్ హైదరాబాదు నుండి జంగారెడ్డిగూడెం వైపు ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో దమ్మపేట మండలం గున్నేపల్లి గ్రామ శివారులో లారీ టైర్ పంచర్ అయింది. దీంతో రమేష్ సమీపంలోని పంచర్ షాప్ కోసం రోడ్డుపై నడుచుకుంటూ వెళు తుండగా, సత్తుపల్లి నుండి మొద్దులగూడెం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం అతన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ తలకు తీవ్ర గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మొద్దులగూడెం గ్రామానికి చెందిన బూరుగు వంశి,నారం నాగరాజులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే 108 అంబులెన్స్ ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం రమేష్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అక్కడి వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై పార్సిల్ సర్వీస్ అశ్వరావుపేట ఏజెంట్ మౌలాలి ఫిర్యాదు మేరకు దమ్మపేట ఎస్సై సాయి సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 46వ డివిజన్‌లో అభివృద్ధికి శ్రీకారం

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం, ఏప్రిల్ 1 (జనంసాక్షి):**
ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు మరో అడుగు పడింది. సుమారు రూ. 29.50 లక్షల వ్యయంతో



నిర్మించబోయే సీసీ రోడ్ల పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ పనులు గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ నగర అభివృద్ధి పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చూపుతున్న కట్టుబాటు అభినందనీయమని పేర్కొన్నారు. జూబ్లీ పుర, సారథి నగర్ ప్రాంతాల్లో రోడ్ల సమస్యలు పరిష్కరించేందుకు ఈ సీసీ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్‌లో మురికికాల్వలు, రోడ్ల నిర్మాణం వంటి కీలక పనులకు మంత్రి, మేయర్, కమిషనర్ ,మున్సిపల్ అధికారుల సహకారం అందుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. చేపట్టే పనులు నాణ్యతతో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో 46వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, వివిధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి):**
అయ్యప్ప భక్త సమాజం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని బుధవారం స్థానిక అయ్యప్ప దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, సర్వాభిషేకాలు, దేవాలయ ప్రాంగణంలో స్వామివారి పల్లకి సేవ, అయ్యప్ప పడి పూజ వంటి ప్రత్యేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేష్, వైస్ చైర్‌పర్సన్ కొయ్యడ రజనీ శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం ట్రస్ట్ శాశ్వత అధ్యక్షులు రాపోలు రామచంద్రం, ట్రస్ట్ ధర్మకర్తలు ఎన్నం శివకుమార్, భారత లవకుమార్, చి. బాలనర్సింహ, జెల్ల వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే ఉత్సవ కమిటీ గురుస్వాములు మెరుగు గోపాల్, జి. వెంకటేష్, టి. వెంకటేష్, శ్రీనివాస్, బాబు, రామకృష్ణ, కరుణాకర్ రెడ్డి, డోర్నల గణేష్, రాపోలు జ్ఞానేశ్వర్, బోగ విష్ణు, తడక యాదగిరి, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

